ప్రజాశక్తి
సోమవారం 18 డిసెంబర్ 2023
5
శ్రీ సత్యసాయి



వంతెన నిర్మాణం చేపట్టాలి

ప్రజాశక్తి-హిందూపురం

పురపాలక సంఘ పరిధిలో ఉన్న పెన్నా నది వంతెన నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని బిఎస్‌పి రాష్ట్ర నాయకులు శ్రీరాములు డిమాండ్ చేశారు. వంతెన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ బిఎస్‌పి ఆధ్వర్యంలో ఆదివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతు పెన్నా నది వంతెన కూలిపోయి సంవత్సరాలు గడుస్తున్నా నిర్మాణం మాత్రం చేపట్టలేదన్నారు. ఈ వంతెన నిర్మాణానికి రూ.80 లక్షలు మంజూరయ్యాయనివెంటనే పనులు ప్రారంభిస్తామని స్థానిక ఎంపీతో పాటు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి వరకు అందరు చెబుతున్నారని అయితే వీరి మాటలు గోడ మీద రాతలుగా మారాయే తప్ప వంతెన నిర్మాణం చేపట్టలేదని విమర్శించారు. వెంటనే నూతన వంతెన నిర్మాణం చేపట్టకపోతే ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరికుమార్, అడ్వకేట్ సత్యనందమూర్తి, చిరంజీవి, జంపాల నాగరాజుస్వామి, దాసరి ఈశ్వరయ్య, మౌలాలి, ఖలందర్, బాబు, క్రిష్టప్ప, నరసింహులు, సి. వెంకటేష్, జి.ఆర్. వెంకట్రాముడు, అంజనప్పతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

కొనసాగిన అంగన్వాడీల సమ్మె



మా అమ్మలకు న్యాయం చేయాలని రోడ్డుపై బైటాయించిన చిన్నారులు

ప్రజాశక్తి-హిందూపురం

తమ డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె కొనసాగింది. వీరి సమ్మె ఆదివారానికి ఆరవ రోజుకు చేరుకుంది. ఆరవ రోజు అంగన్వాడీలు వినూత్నంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఆందోళనలో భాగంగా పట్టణంలోని ఇందిరా పార్కు నుంచి అంగన్వాడీలు తమ పిల్లలతో కలిసి తలపై గడ్డి ఎత్తుకుని నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్‌లో మానవహారంగా ఏర్పడి, గడ్డిని తింటు నిరసన తెలిపారు. తల్లులకు వారి బిడ్డలు మద్దతు ఇచ్చారు. చిన్నారులు రోడ్డుపై కూర్చొని' జగన్ మామయ్య మా టీచర్ల, తల్లుల జీతాలు పెంచాలి.. మా అమ్మలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి ' అంటూ నినాదాలు చేశారు. అనంతరం అక్కడి నుంచి తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి వినూత్న నిరసన చెప్పారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని జగన్‌కు సోది చెబుతున్నట్లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఉషారాణి, ప్రాజెక్టు కార్యదర్శి లావణ్య మాట్లాడుతు అంగనవాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేస్తుంటే ప్రభుత్వం వారి పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తూ అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టడం శోచనీయమన్నారు.. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల వేతనాలు పెంచాలని, గ్రాడ్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమ సమ్మెకు అందరూ మద్దతు ఇస్తున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం మౌనంగా ఉండటం ఏంటని ప్రశ్నించారు. తమ సమస్యలను విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు, పార్టీ నేతలు అందరూ గమనిస్తూ మద్దతుగా నిలిచారని అన్నారు. తమ డిమాండ్లు పరిష్కరించేవరకు సమ్మె చేస్తామని తెగేసి చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు శిరీష, శైలజ, నాగమ్మ, రిహానా, సుమియ, వరలక్ష్మితో పాటు పెద్ద ఎత్తున అంగన్వాడీలు పాల్గొన్నారు.

లేపాక్షి : మండల పరిధిలోని అంగన్వాడీల నాయమైన డిమాండ్లు పరిష్కారించాలని కోరుతూ చిన్న పిల్లలు, బాలింతలు, గర్భిణులు అంగన్వాడీ కేంద్రాల వద్ద ఆదివారం నిరసన చేపట్టారు. 'మాకు పౌష్టికహారం అందాలంటే అంగన్వాడీ సిబ్బంది డిమాండ్లు పరిష్కరించాల'ంటూకోరారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : అంగన్వాడీల ఆందోళన మండలంలో ఆదివారం కొనసాగింది. 5 రోజులుగా మండల కేంద్రాలకే పరిమితమైన సమ్మె ఆదివారం గ్రామీణ ప్రాంతాలలో సాగింది. దీని కారణంగా గ్రామాల్లో పెద్ద ఎత్తున చర్చ సాగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీలకు మద్దతుగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు నిరసన తెలిపారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు శోభమ్మ,రామతులసమ్మ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆరు రోజులుగా ఆందోళన చేస్తున్న అంగన్వాడీలపై ప్రభు త్వం ఉక్కుపాదం మోపడం అన్యాయమని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు శెట్టిపి జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన దీక్షా శిబిరంలో ఆదివారం అంగన్వాడీలు గడ్డితింటూ వినూత్నంగా నిరసన తెలిపారు. వీరి దీక్షకు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడితో పాటు జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు అయూబ్‌ఖాన్, ఆదినారాయణ, సిపిఎం పట్టణ కార్యదర్శి నాగార్జున, సీనియర్ నాయకుడు బాషా, రైతు సంఘం జిల్లా, మండల అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న, కొత్తపేట మారుతి, ఆటో యూనియన్ నాయకుడు రఫీ పాల్గొన్నారు.

గుడిబండ : సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె గుడిబండలో ఆదివారం నాటికి 6వ రోజుకు చేరుకొంది. దీక్షా శిబిరంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు గులాబీ కలర్ దుస్తులు ధరించి నిరసన వ్యక్తంచేశారు. వీరి సమ్మెకు మద్దతుగా ప్రీ స్కూల్ పిల్లల తుల్లులు దీక్షలో పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యదర్శి మహదేవమ్మ మాట్లాడుతూ తాము చాలీచాలని వేతనంతో పని చేస్తున్నామన్నారు. తక్షణమే వేతనం పెంచి పని భారం తగ్గించాలని కోరారు. అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగులగొట్టడం దుర్మార్గమన్నా రు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించేంత వరకూ సమ్మెను విరమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. దీక్షలో అంగన్వాడీ యూనియన్ నాయకురాలు లక్ష్మీదేవి, కార్యకర్తలు బీమాబాయ్, జయలక్ష్మి, సునీత, కవిత, లక్ష్మీదేవి, గీత, వనిత, భాగ్యమ్మ, నాగరత్న, ఈరమ్మ, మంజుల, లక్ష్మమ్మ, నగీనా, తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : ముదిగుబ్బలో అంగన్వాడీల దీక్షకు చిన్నారుల తల్లులు మద్దతు తెలుపుతూ దీక్షా శిబిరంలో పిల్లలతో కలిసి కూర్చున్నారు. దీక్షలో సిపిఎం మండల కార్యదర్శి

ఆందోళనకు చిన్నారుల మద్దతు
గ్రామాల్లోనూ కొనసాగిన నిరసన

ఆటో పెద్దన్న, సిఐటియు నాయకులు బాబు, వెంకటేష్, పోతలయ్య, లక్ష్మీనారాయణ, రహంతుల్లా, చాంద్‌బాషా, అంగన్వాడీ ప్రాజెక్టు అధ్యక్షురాలు రజియా, అంగన్వాడీ టీచర్లు ఇందుమతి, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు : అంగన్వాడీలు సిఐటియు మండల కార్యదర్శి శ్రీరాములు ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకూ ర్యాలీ నిర్వహించి అక్కడ మానవహారంగా ఏర్పడ్డారు. సిఐటియు మండల అధ్యక్షులు కుళ్లాయప్ప, కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మె పట్ల ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాళ్లు ఆశీర్వాదమ్మ, విజయమ్మ, జయమ్మ, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : నగర పంచాయతీ పరిధిలోని తిమ్మాపురం సెంటర్ వద్ద అంగన్వాడీలు చేపట్టిన దీక్షలు సెంటర్‌లో ఉన్న చిన్నారులు, లబ్ధిదారులు మద్దతు తెలుపుతూ దీక్షలో పాల్గొన్నారు. వారికి సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ లక్ష్మీదేవి, కృష్ణవేణి, టిడిపి కౌన్సిలర్ గిరి, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.



చిలమత్తూరు మండలంలో అంగన్వాడీ సెంటర్‌ముందు చిన్నారులు, అంగన్వాడీల నిరసన



ధర్మవరంలో గడ్డిని తింటూ నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడీలు

సమ్మెపై ప్రభుత్వం పునరాలోచించాలి
సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. రాంభూపాల్



సమావేశంలో మాట్లాడుతున్న వి. రాంభూపాల్

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్

రాష్ట్రంలోని పలు రంగాలలో ఉద్యోగులు, కార్మికులు సమ్మెబాట ఎందుకు పడుతున్నారో ప్రభుత్వం పునరాలోచించాలని సిపిఎం నాయకులు రాంభూపాల్ రెడ్డి అన్నారు. పుట్టపర్తి ప్రశాంతి గ్రామంలోని సిపిఎం కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సిపిఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఎం తీసుకోవలసిన నిర్ణయాలు, భవిష్యత్ కార్యాచరణ, ప్రభుత్వ విధానాలు, గ్రామీణ ప్రాంతాల సమస్యలపై ప్రత్యేక పోరాటాలు తదితర అంశాలపై సభ్యులతో చర్చించారు. అనంతరం రాంభూపాల్ మాట్లాడుతూ అంగన్వాడీకార్యకర్తలు చేస్తున్న నిరసన ధర్నా కార్యక్రమాలను విరమింప చేసి వెంటనే వారిని చర్చలకు పిలిచి వారి డిమాండ్ల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆశా వర్కర్లు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మున్సిపల్ ఉద్యోగులు, తదితర రంగాల కార్మికులు అందరూ సమ్మెబాట పడుతున్నారని గతంలో వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడంతోనే సమ్మెలకు దిగుతున్నారని అన్నారు. ప్రభుత్వం వారికి ఇచ్చిన హామీలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 1,27 వేల అంగన్వాడీ కేంద్రాలు మూతపడితే ప్రభుత్వం వాటి తాళాలు పగలగొట్టించి గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా తెరిపించి విధులు నిర్వర్తించే విధంగా ఆదేశాలు జారీ చేయడం సబబుకాదన్నారు. ఇది ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలకు నిదర్శనమన్నారు. పౌష్టికాహారం, అంగన్వాడీ కేంద్రాలలో భోజనాలను సచివాలయ సిబ్బంది అందజేయకుండా ఆడుకుంటుంటే ప్రభుత్వ ఉన్నతాధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గ్రామ సచివాలయ ఉద్యోగులు అంగన్వాడీ కేంద్రాలకు తాము వెళ్లమనితెగేసి చెప్పితే వెంటనే ఆశా వర్కర్లను అంగన్వాడీ కేంద్రాల బాధ్యతలు అప్పగించడం విడ్డూరంగా ఉందని తెలిపారు. జిల్లాలో కేంద్ర కరువు బృందాలు పర్యటన కంటి తుడుపు చర్యలా ఉందని విమర్శించారు. రైతులకు బ్యాంకులు ఇచ్చే రుణాల ఆధారంగా ఇన్సూరెన్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి పనిదినాలను 200 రోజులకు పెంచాలని, పట్టణ ప్రాంతాల్లో సైతం ఉపాధి కల్పన చేయాలని కోరారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులతో ఇతర సంఘాల ఆధ్వర్యంలో ఉమ్మడి పిలుపుతో సిపిఎం ఆందోళనలకు సిద్ధమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఇఎస్. వెంకటేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బడా సుబ్బిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పెద్దన్న, జెడ్‌పి. శ్రీనివాసులు, జిఎల్ నరసింహులు, లక్ష్మీనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం ఫిరంగి ప్రవీణ్, రమేష్, నాగార్జున, రమణ, బ్యాళ్ల అంజి, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మూర్ఛవ్యాధి శిబిరం

ప్రజాశక్తి-హిందూపురం

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి నెల మూర్ఛవ్యాధి గ్రస్తులకు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరం ఆదివారం పట్టణంలోని ఆర్‌పిజిటి రోడ్డులోని ఆల్ హి లాల్ పాఠశాల ఆవరణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ ఇటి రామ్మూర్తి ఆధ్వర్యంలో 155 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి, వారికి రెండు నెలలకు సరిపడు మందులను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు జెవివి నాయకులు అంజన రెడ్డి, జిఆర్ శ్రీనివాసులు, రామకృష్ణ, అతావుల్లా, నాగేంద్రాచారి, లక్ష్మీపతి, నాగరాజ గుప్త, ఉగ్రప్ప, సుబ్రమణ్య నాయక్, మంజునాథాచారి, బావుద్దీన్, ఉమామహేష్, చంద్రశేఖర్‌రెడ్డి, అబ్దుల్ హక్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం రూరల్ మండలం కిరికెర వద్ద ఉన్నా ఎల్‌ఆర్‌జి పబ్లిక్ స్కూల్‌లో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఆదివారం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ నిఖిల్ గోవింద రామమూర్తి, సెక్రటరీ బాలసుందరం మాట్లాడుతు ఎల్‌ఆర్‌జి విద్యా సంస్థల వ్యవస్థాపకులు రామమూర్తి జయంతిని పురస్కరించుకుని పాఠశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ వారి సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎ సంజీవ రెడ్డి, హెచ్‌ఎం భారతి, రెడ్ క్రాస్ వైద్యులు, మేనేజర్ రఘువీర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకంపై పెరుగుతున్న ఆసక్తి
ఉద్యానవన శాఖాధికారి చంద్రశేఖర్



ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

ఉమ్మడి అనంతపురం జిల్లాలో పండ్ల తోటల పెంపకం గత పది సంవత్సరాల నుండి అభివృద్ధి చెందింది. పండ్లతోటల పెంపకంపై రైతులు ఆసక్తి చూపి విరివిగా సాగు చేస్తున్నారు. గతంలో తీవ్ర వర్షాభావంతో పండ్ల తోటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. నాలుగు సంవత్సరాల నుండి జిల్లాలో వర్షాలు కురుస్తుందన రైతులు పండ్ల తోటల పెంపకం చేపడుతున్నారు. దానికి తోడు ప్రభుత్వం కూడా ఎన్నో ప్రోత్సాహకాలు కల్పిస్తోంది. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు.

ప్రశ్న: పండ్ల తోటలసాగుతో రైతులకు ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయి?

జవాబు: అతివృష్టి అనావృష్టి చేత ఇటీవల చాలామంది రైతులు పంటలు సాగు చేయలేక పండ్లతోటల పెంపకంపై మక్కువ చూపుతున్నారు. రైతులకు ప్రభుత్వం ఎన్నో ప్రోత్సాహకాలు ఇస్తోంది. ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటలు సాగు చేసుకోవచ్చు. వీటి సంరక్షణకు కూడా ప్రభుత్వం చేయూతనందిస్తోంది. దీని ద్వారా రైతులకు పెట్టుబడి తగ్గుతుంది. దీంతో ఎక్కువ శాతం మంది రైతులు పండ్ల తోటల పెంపకం పై మక్కువ చూపుతున్నారు.



ఉద్యానవన శాఖాధికారి చంద్రశేఖర్

ప్ర : పండ్లతోటల పెంపకం కోసం రైతులకు ప్రభుత్వము ఎలాంటి ప్రోత్సాహకాలు కల్పిస్తోంది ?

జ : పండ్ల తోటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం అనేక ప్రోత్సాహలను అందిస్తోంది. బోరు బావులు త్రవ్వకం రైతులకు డ్రైలాండ్ హార్టికల్చర్ పథకం ద్వారా మామిడి మొక్కలు సాగు చేస్తే మొక్కలకు నీటిని అందించడానికి, ఎరువులు తదితర వాటి కోసం మూడేళ్లకు ఎకరాకు రూ.1, 03,193 రాయితీ అందిస్తుంది. బోరు బావులు ఉన్న రైతులకు చీనీ మొక్కలు సాగు చేసుకుంటే రూ.1,07, 459 రాయితీ అందిస్తోంది. జామ ,సపోటా, కొబ్బరి ,సీతాఫలం, తదితర పండ్ల తోటల సాగుకు రాయితీలు విరివిగా ప్రభుత్వం అందిస్తోంది. దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

ప్ర : పండ్ల తోటల రైతులకు ఏయే పంటలకు ఎంత నష్టపరిహారం అందిస్తారు?

జ: సత్య సాయి జిల్లా వ్యాప్తంగా 2022 సంవత్సరంలో కురిసిన వర్షాలకు 255 హెక్టార్లలో పండ్లతోటలకు నష్టం వాటిల్లింది. 316 మంది రైతులకు పంట నష్టం జరిగింది. అత్యధికంగా కాయగూరల పంటలైన టమోటాకు భారీ నష్టం వాటిల్లింది .జిల్లా వ్యాప్తంగా 110 ఎకరాల్లో టమోటా పంట నాశనమైంది. నష్టపరిహారం బొప్పాయికి ఎకరాకు రూ.15వేలు, అరటికి రూ.25 వేలు, మామిడికి ఎకరాకు రూ.20, వేలు, నారింజ, దానిమ్మ, కాయగూరలు పంటలకు రూ. 15వేలు, కొత్తిమీర పంటకు రూ.7,200 నష్టపరిహారం రైతులకు అందించాం.

ప్ర : పండ్ల తోటల నష్ట నివారణ చర్యలేవి?

జ: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సత్యసాయి జిల్లాలో ఉద్యానవన పంటలకు అపార నష్టం వాటిల్లింది. ఉద్యాన పంటలతో పాటు కాయగూరలు, పండ్ల తోటలు సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రాథమిక అంచనా ప్రకారం పంట నష్ట నివేదికను తయారుచేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. జిల్లాలో 33శాతం పంట నష్ట పరిహారం అందించడానికి ప్రతిపాదనలు పంపాం. గత సంవత్సరంలో కురిసిన భారీ వర్షాలకు పంట నష్ట పరిహారం అంచనా వేసి నివేదికలు ప్రభుత్వానికి పంపి, నష్టపరిహారం కూడా అందజేశాం.

ప్ర : గత నాలుగు సంవత్సరాల నుండి నష్టపోయిన రైతులను ఏ విధంగా ఆదుకుంటున్నారు?

జ : పంట నష్టాన్ని అంచనా వేసి నివేదికలు ప్రతి సంవత్సరం ప్రభుత్వానికి అందిస్తున్నాం. గత నాలుగు సంవత్సరాల నుండి ఉద్యానవన పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించాం. క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి నివేదికలను ప్రతి సంవత్సరం అందజేస్తున్నాం. దాని ప్రకారం ఇంకా రావాల్సిన వారికి త్వరలో నష్టపరిహారం అందజేయనున్నాం. వీటికి తోడు డ్రిప్పు పరికరాలు, స్ప్రింక్లర్లు, స్ప్రేయర్లు ,పైపులు సబ్సిడీ ధరలకు అందిస్తున్నాం.

చిలమత్తూరు 'పంచాయితీ'

- కార్యదర్శికి, సర్పంచికి మధ్య కోల్డ్‌వార్
- ఉద్దేశపూర్వకంగా కార్మికుల తొలగింపు
- ఎక్కడ చూసినా పేరుకుపోయిన చెత్త



దిగువ బస్టాండ్ లో చెత్త పెరిగి మూసుకు పోయిన మురుగుకాలువ



మరవకొత్తపల్లి బీసీ కాలనీలో శుభ్రం చేయక పోవడంతో గడ్డితో మూసుకు పోయిన మురుగు కాలువ

ప్రజాశక్తి - చిలమత్తూరు

చిలమత్తూరు పంచాయతీలో సర్పంచి, పంచాయతీ కార్యదర్శికి మధ్య కోల్డ్ వార్ జరుగుతోంది. వీరిద్దరి మధ్య ఏర్పడిన సమన్వయ లోపంతో పంచాయతీ వ్యాప్తంగా సమస్యలు పేరుకుపోతున్నాయి. పారిశుధ్యం పడకేసింది. సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారయింది. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంగా ఉంటేనే ఆ పంచాయతీ అభివృద్ధి చెందుతుంది. అయితే వీరి సమన్వయ లోపం, వ్యక్యిగత పట్టింపుల వల్ల చిలమత్తూరు పంచాయతీ అభివృద్ధి కుంటుపడింది.

కోల్డ్ వార్ కి కారణం ఏంటి?

నూతనంగా నిర్మించిన సచివాలయ భవనంలో సర్పంచి గది భవనంలో పై భాగాన ఉంటుంది. క్రింద భవనంలో కార్యదర్శి గది ఉంటుంది. అయితే కార్యదర్శి లేని సమయంలో సర్పంచి సంధ్య కార్యదర్శి గదిలో కూర్చుని ప్రజల సమస్యలు వింటున్నారు. ఆ సమయంలో కార్యాలయానికి వచ్చిన కార్యదర్శి తన సీట్లో సర్పంచి కూర్చోవడం చూసి మండిపడినట్లు సమాచారం. అప్పటి నుంచి వీరి మధ్య మనస్పర్థలు ఏర్పడినట్లు తెలుస్తోంది. ఆ గొడవను మనసులో పెట్టుకొని తాము చేసిన పనులకు సంబంధించిన బిల్లులు పెట్టకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, అప్పులు చేసి పనులు చేస్తే ఏదో ఒక వంక పెట్టి బిల్లులు ఆపేస్తున్నారని సర్పంచి ఆరోపిస్తున్నారు. దీంతో ఇక వేరే పనులు చేయాలంటే అప్పులు కూడా పుట్టడం లేదని ఆవేదన చెందుతున్నారు. అయితే ఈ తతంగం అంతా మండల స్థాయి అధికారులకు తెలిసినా చూసీ చూడనట్లు వదిలేస్తున్నారన్న విమర్శలు వినపడుతున్నాయి. వీరిద్దరిని సమన్వయం చేస్తారా లేక వదిలేస్తారో తెలియదు కాని పంచాయతీ పరిస్థితి మాత్రం దీనంగా తయారైంది.

స్వచ్ఛభారత్ కార్మికులకు అన్యాయం

సర్పంచి,కార్యదర్శి మధ్య నెలకొన్న కోల్డ్‌వార్‌తో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారు. స్వచ్ఛ భారత్ కార్మికులకు వేతనాలు చెల్లించలేక పోతున్నామని చేతులెత్తేసి పొమ్మనకుండా పొగపెట్టారు. దీంతో నలుగురు పనికి దూరం అయ్యారు. మరో వైపు వైతనాలు ఇవ్వలేక 12 మంది స్వచ్ఛ భారత్ కార్మికులను తొలిగించినట్లు అధికారులు చెబుతున్నారు. మిగిలిన 8 మంది పని చేస్తున్నా వారిలో నలుగురు రావడం లేదని తెలుస్తోంది. వీరికి సబ్బు, నూనె ఇచ్చినా బిల్లులుకార్యదర్శి చెల్లించలేదని సర్పంచి మామ నరసింహప్ప తెలిపారు. ఈ నేపథ్యంలో పంచాయతీలో పారిశుధ్యం పడకేసింది. ఎక్కడ చెత్త అక్కడ పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. వాటర్ ట్యాంక్‌లకు బ్లీచింగ్ చేయక పోవడంతో ట్యాంక్‌లలో పాచిపేరుకుపోయింది.

సమస్యలు దృష్టికి వచ్చినా పట్టించుకోరు

ప్రజలు అనేక సమస్యలు మా దృష్టికి తీసుకొస్తున్నారు. అయితే మేము ఆ సమస్యలను కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవటం లేదు. దీంతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాము. కార్యదర్శి కార్యాలయానికి సమయానికి రావటం లేదని ప్రజల నుండి ఫిర్యాదులు అందాయి. ఉన్నత స్థాయి అధికారులకు విన్నవించాము. కార్యదర్శిపై వారు చర్యలు తీసుకొని పంచాయతీ అభివృద్ధి కి తోడ్పడాలి.

సంధ్య,
చిలమత్తూరు సర్పంచి

బిల్లులు చెల్లించలేదనడం అసత్యం

నేను చిలమత్తూరు పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు తీసుకునే సమయంలో 15 వ ఆర్థిక సంఘం నిధులు కేవలం రూ. 9 లక్షలే ఉన్నాయి. సాధారణ నిధులు కూడా సరిగా వసూలు కావడం లేదు. ఇది మేజర్ పంచాయతీ. తిరిగి నిధులు వచ్చే వరుకు వీటినే వాడుకోవాలనే ఉద్దేశ్యంతో అత్యవసరమున్న వాటికే ప్రాధాన్యత ఇచ్చాము. ఇప్పటికే నిధులు సున్నా అయ్యాయి. ఇక రానున్న వేసవిలో తాగునీటి సమస్య తలెత్తితే నిధులు లేక పోతే ఎలా పరిష్కరించాలి

మధుసుధన్,
చిలమత్తూరు కార్యదర్శి

ప్రయివేటు బస్సుల ఇష్టారాజ్యం

శుభకార్యాలకు రూట్ బస్సులు.. కన్పించని అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి నంచి కర్నాటకలోని బెంగుళూరు, చింతామణి, కేజీఎఫ్ లకు ప్రయాణికులు సౌకర్యార్థ రాక పోకలు కొరకు గతంలో 40 సంత్సరాలు క్రితం 14 ప్రయివేటు బస్సులకు అంతర్రాష్ట్ర పర్మిట్లు మంజూరు చేశారు. అయితే దీనిని అసరాగా చేసుకొన్న కొందరు ప్రైవేట్ బస్సుల యజమానులు రవాణా శాఖ నిర్దేశించిన పర్మిట్ పరిధిలోనే కాకుండా ధనర్జనే ధ్యేయంగా ఇష్టనుసారం కదిరి, చుట్టూ పక్కల 40 కిలోమీటర్ల నుండి కర్నాటక లోని బెంగుళూరు, చింతామణి, కోలార్, చికబాల్లాపూర్ ఇతర ప్రాంతాలకు శుభకార్యాలకు అద్దె ప్రాతిపదికన తిప్పుతున్నారు. అలాగే పర్మిట్ కేటాయించిన రూట్‌లో ప్రయాణికులకు అనుగుణంగా ఆ సమయాల్లో మాత్రమే బస్సులు రాక పోకలు సాగించాలి. అలా కాకుండా పర్మిట్ సమయ వేళల్లో ఆలస్యంగా లేదా ముందుగా వెళ్లిన రూట్ పర్మిట్ పరిధి దాటినా ఆ సర్వీస్ రద్దు చేసే అధికారం ఆ శాఖ అధికారులకు ఉంది. అయితే ఈ విషయంలో అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినపడుతున్నాయి. బి కొత్తకోట చింతామణి మధ్య16 సింగిల్స్ తిరిగే వాటిని ఇటీవల కదిరి టు బెంగుళూరుగా 8 పర్మిట్లుగా రాకపోకలు సాగిస్తున్నారు. వీటి పర్మిట్ కు సంబంధించి అంతరాష్ట్ర పర్మిట్ ఆంధ్రలో 65కిలోమీటర్లు , కర్నాటకలో 80 కిలోమీటర్లు పరిధి పెంచుతు ఇప్పట్లో కొత్తగా రూట్లు ఇవ్వడం సాధ్యం కాదు. నిబంధనలకు విరుద్ధంగాఎలా అనుమతి ఇచ్చారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ బస్సులు యథేచ్ఛగా ఎప్పుడు పడితే అప్పుడు రాక పోకలు సాగిస్తున్నాయి.

కదిరి నుండి పలు ప్రాంతాలకు తిరిగే ప్రయివేటు బస్సులు నిబంధనలు పాటించడం లేదు. రూటు బస్సులను శుభకార్యాలయకు తిప్పుతూ ప్రయివే బస్సుల యాజమాన్యాలు సొమ్ము చేసుకుంటున్నాయి. నిబంధనలు పాటించిన ప్రయివేటు బస్సుల యాజమాన్యాలపై సంబందిత రవాణా శాఖాధికారులు చర్యలు తీసుకోవటం లేదు. ఈ విషయంలో అధికారుల చిత్తశుద్ధిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



ఎంవిఐకి ఫిర్యాదు చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు(ఫైల్‌ఫొటో)

పర్మిట్ సమయం కంటే ముందే వెళ్తున్న బస్సులు

పర్మిట్ నిబంధనలు మేరకు కదిరి లో హల్ట్ ఉండి మరుసటి రోజు ఉదయం 4గంటలకు బయలుదేరల్సిన బస్సు సాయంకాలం 5.40 సమయంలో కదిరి నుండి బి. కొత్తకోటకు ప్రయాణికులతో వెళ్లి అక్కడ నైట్‌హాల్ట్ పెట్టుకొని అక్కడి నుండి ఉదయం బెంగుళూరు వెళుతోంది. గత నెలలో వివాహాల సమయంలో కదిరి నుండి బెంగుళూరు చిక్కబాల్లాపూర్ కు అలాగే నల్లమాడ నుండి కేజీఫ్ కు బాడుగకు వెళ్లినట్లు సమాచారం. బస్సుల రాకపోకలు పర్మిట్ సమయ పాలన ఎక్కడ నుండి ఎక్కడికి వెళ్తున్నాయి. రికార్డులో చూపిన నెంబర్ బస్సు వస్తుందా లేదా, ఎన్ని బస్సులు కదిరికి వస్తున్నాయి. అన్ని బస్సులకీ పర్మిట్లు ఉన్నాయా తదితర వాటిని చూడాల్సిన బాధ్యత రవాణా శాఖ అధికారులకు ఉంది. అయితే ఆశాఖకు చెందిన అధికారులు విధులు పట్ల అలసత్వం వహిస్తూ నిబంధనలకు నీళ్లు వదిలేస్తున్నారన్న విమర్శలు వినపడుతున్నాయి. ఇంతవరకు వారు రోడ్డు పైకి వచ్చి వీటిని ఇంతవరకు తనిఖీ చేసిన దాఖలాలు కూడా లేవు.

ప్రమాదం సంబవిస్తే ఎవరు బాధ్యత?

కర్నాటక రాష్ట్రంలో ఇటీవల కళ్ల ముందే రెండు చోట్ల ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. బాగేపల్లి మధ్య తిరిగే ప్రైవేట్ రూట్‌బస్సు బోల్తా పడి 8 మంది దాకా మృత్యువాతపడ్డారు. పలువురు గాయలపాలయ్యారు. అలాగే గోరంట్ల నుండి బెంగుళూరుకు ప్రయాణికులతో వెళ్తున్న టాటా సుమో చిక్కబల్లాపూర్ వద్ద ప్రమాదం చోటుచేసుకోవడంతో ఘటన స్థలం లోనే 12 మంది దుర్మరణం చెందారు. కళ్ల ముందే ప్రయాణికుల ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నా రవాణా శాఖ అధికారులు గుణపాఠం నేర్చుకోకుండా పర్మిట్ పరిధి దాటి సమయ పాలన పాటించకుండా వెళ్లే బస్సులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వీటికి ఎక్కడైనా ప్రమాదం సంభవిస్తే ప్రయాణికుల ప్రాణాలకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రజలు మోటర్ వాహన అధికారులను ప్రశ్నిస్తున్నారు.


ఘనంగా భక్త కనకదాస విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్



కనకదాస విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపి మాధవ్, ఎమ్మెల్యేలు కేతిరెడ్డి, శంకరానారాయణ

పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్‌లో పట్టణ కురుబ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భక్త కనకదాసు విగ్రహాన్ని ఆదివారం ముఖ్యఅతిథులు ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యేలు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, శంకరనారాయణ, ఎపి కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు, కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోరంపల్లి ఆంజనేయులు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ భక్త కనక దాసు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడని, ఆయనను స్మరించుకో వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో కురుబ సామాజికవర్గానికి మరిన్ని పదవులు అందేలా కృషి చేస్తామన్నారు. కురుబలంతా సంఘటితమై తమ సమస్యలను ఐకమత్యంతో పరిష్క రించుకోవాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. కళాజ్యోతి సర్కిల్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ వాణిజ్య సముదాయానికి ఎమ్మెల్యే శంకర నారాయణ తండ్రి, ధర్మవరం మున్సిపల్ మాజీ ఛైర్మన్ పెదయ్య(వకీల్ పెదయ్య) కాంప్లెక్స్‌గా నామకరణం చేస్తున్నట్లు ఎమ్మెల్యే కేతిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కురుబ సంఘం జిల్లా అధ్యక్షుడు రెబ్బల మల్లికార్జున, నాయకులు మల్లికార్జున, రవి, కోటి వెంకటేశ్, గిరిక నారాయణస్వామి, పాల సూరి, ఈశ్వరయ్య, బలరాం, నెమలి ఈశ్వరయ్య పాల్గొన్నారు.



ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గేతో భేటీ అయిన రఘువీరా

ఎఐసిసి అధ్యక్షుడితో రఘువీరా భేటీ

మడకశిర : ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఆదివారం సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి బెంగళూరులోని ఖర్గే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రఘువీరా ఖర్గేకు పూలబొకే అందజేశారు. అనంతరం కర్నాటక, తెలంగాణలో ఎన్నికల్లో అనుసరించిన విధానాలతో పాటు రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ఎలా ఎదర్కోవాలి, తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఎపి రాజకీయాలు ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం.

మహాసభతో చేనేతల సత్తా చాటుదాం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్



మాట్లాడుతున్న జాతీయ చేనేత అధ్యక్షులు బండారు ఆనంద్ ప్రసాద్

జనవరి 29వ తేదీ ధర్మవరంలో నిర్వహిస్తున్న చేనేత మహాసభతో చేనేతల సత్తా చాటుదామని జాతీయ చేనేత అధ్యక్షులు బండారు ఆనంద్ ప్రసాద్ పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రణవ్ ఫంక్షన్ హాలులో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించగా రాష్ట్ర అధ్యక్షులు శివరాం ప్రసాద్, ఉపాధ్యక్షులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, కందికుంట వెంకటప్రసాద్, రాష్ట్ర, జిల్లా, చేనేత ప్రముఖులు, స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నేడు చేనేత పరిశ్రమ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. చేనేత పరిశ్రమ ఉనికిని కాపాడుకుంటూ భవిష్యత్తు ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ఏ పార్టీ చేనేత పరిశ్రమను గుర్తిస్తుందో ఆ పార్టీకే మద్దతు ఉంటుందని తెలిపారు. సమావేశంలో జాతీయ చేనేత అధ్యక్షురాలు జయశ్రీ, స్థానిక పట్టు చీరల వ్యాపారుల సంఘం అధ్యక్షులు గిర్రాజు రవి, గౌరవాధ్యక్షులు వెంకటరమణ, నాయకులు నాగరాజు, గడ్డం శ్రీనివాసులు, బండారు ఆదినారాయణ, పల్లెం వేణుగోపాల్, చంద్రమౌళి, గిర్రాజ్ నగేష్, మెటికల కుళ్లాయప్ప, జింకా రాజేంద్రప్రసాద్, చింతా శ్రీనివాసులు, చింతా నాగరాజు, గడ్డం పార్థసారథి, పరిసే సుధాకర్, డాక్టర్ నరసింహులు, కిరణ్ కుమాం, చేనేత కుల బాంధవులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పాలన : ఎమ్మెల్యే

తలుపుల :సిఎం జగన్ సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పేర్కొన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో ఆదివారం టిడిపితో పాటు ఆ పార్టీకి చెందిన వివిధ యూనియన్లకు సంబంధించిన 200 కుటుంబాలు వైసిపిలోకి చేరాయి. వారికి ఎమ్మెల్యే వైసిపి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరినీ గౌరవంగా కళ్లల్లో పెట్టుకుని చూసుకుంటామ న్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు బూటకపు హామీలతో మభ్యపెట్టి, అధికారం చేపట్టిన తర్వాత ప్రజలను ఎలా మోసం చేశారో ప్రజలందరికీ తెలుసన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

బత్తలపల్లి : నాలుగు నెలల తర్వాత ఎమ్మెల్యేగా మీ గ్రామంలో అడుగుపెట్టి సమస్యలు పరిష్కరిస్తానని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ హామీ ఇచ్చారు. మండల పరిధిలోని గరిశన పల్లి పంచాయతీ జలాలపురం గ్రామానికి చెందిన పలువురు వైసిపి నాయకులు పోతలయ్య, శివయ్య, రామక్రిష్ణ, తిరుపాలు, మల్లికార్జున, రామన్న, ఇతర ముఖ్య నాయకులు, వారి కుటుంబసభ్యులు ఆదివారం టిడిపిలో చేరగా వారికి శ్రీరామ్ పసుపు కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణరెడ్డి, చల్లా శ్రీనివాసులు, పోతులయ్య, చంద్రశేఖర్, సురేంద్రనాయుడు పాల్గొన్నారు

రజకులకు ప్రత్యేక చట్టం తీసుకొస్తాం : పల్లె

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్




రజక సంఘం సమావేశంలో మాట్లాడుతున్న పల్లె

టిడిపి అధికారంలోకి రాగానే ఎస్సీ, ఎస్టీ చట్టం తరహాలో రజకులకు ఉపయోగపడేలా ప్రత్యేక చట్టం తెస్తామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర రజక సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ గుర్రపు శాల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన రజక సమావేశంలో పల్లె పాల్గొని మాట్లాడారు. ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, టిడిపికి పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. వైసిపి ప్రభుత్వం అన్ని వర్గాలను అట్టడుగుకు తొక్కుతూ వారి అభివృద్ధిని గాలికి వదిలేసిందన్నారు. దోపిడీ, రాక్షస పాలనకు అంతం పలికే రోజులు దగ్గర పడ్డాయన్నారు. సమావేశంలో రజక సాధికారిక రాష్ట్ర డైరెక్టర్ రామచంద్ర, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అంబులెన్స్ రమేష్, జిల్లా రజక సాధికారిక కన్వీనర్ మాల్యవంతం నారాయణస్వామి, రాష్ట్ర సంఘం కార్యదర్శి తేలిక ఆంజనేయులు, జిల్లా కన్వీనర్ బాపనపల్లి శ్రీనివాసులు, గంగాధర్, పట్టణ టిడిపి అధ్యక్షులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి గూడూరు ఓబులేసు, మహిళా నాయకురాలు రాధమ్మ, కృష్ణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు : డీఎస్పీ

ఓబుళదేవరచెరువు : శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు డీఎస్పీ వాసుదేవన్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఆదివారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌ను సందర్శించి రానున్న ఎన్నికల్లో పోలీసులు నిర్వహించాల్సిన విధి విధానాలపై సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. నేరాలు, కర్నాటక మద్యాన్ని అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. సిబ్బంది పనితీరుతో పాటు రికార్డుల నిర్వహణపై ఆరా తీశారు. కేసులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. డీఎస్పీ వెంట నల్లమాడ సిఐ రాజేంద్రనాథ్‌యాదవ్, ఎస్ఐ మల్లికార్జున్‌రెడ్డి, ఎఎస్ఐలు రమణారెడ్డి, కిషోర్‌రెడ్డి పాల్గొన్నారు.



టౌన్ ప్లానింగ్ అధికారి వివాహానికి హాజరైన గుండుమల, తదితరులు

టౌన్ ప్లానింగ్ అధికారి వివాహానికి ముఖ్య నాయకులు హాజరు

మడకశిర : రొళ్ల మండల పరిధిలోని హనుమంతునిపల్లి గ్రామానికి చెందిన శాంతమ్మ, శివారెడ్డి దంపతల కుమారుడు ఓంకార్ అనంతపురం నగరంలో టౌన్ ప్లానింగ్ అధికారిగా పని చేస్తున్నారు. ఆయన వివాహం ఆదివారం రొళ్లలోని ఓ ఫంక్షన్ హాలులో జరిగింది. ఈ వివాహ వేడుకకు సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే ఈరన్న, కుంచిటి వక్కలిగ రాష్ట్ర కన్వీనర్ వి.ఎ.పాండురంగప్ప, గణేష్ ఎంటర్‌ప్రైజెస్ ఎండి ఆనంద్, చైతన్యకుమార్, మడకశిర మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి బూతేగౌడ్, రంగనాథ్, సోమఘట్ట శివ, విశ్రాంత ఎంఇఒ శివరామప్ప, గోవిందప్ప, జుంజేగౌడ్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

అగ్రవర్ణాలకేనా భూ పంపిణీ..?

ధర్మవరం టౌన్ :మండల పరిధిలోని రేగాటిపల్లిలో భూ పంపిణీకి అగ్రవర్ణాలే అర్హులా.. ఎస్సీ, బీసీలు కనిపించ లేదా అని టిడిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రేగాటిపల్లి వరదరాజులు ప్రశ్నించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయ ఆవరణలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రేగాటిపల్లి సొసైటీ భూముల పంపిణీలో ఎమ్మెల్యే కేతిరెడ్డి ఇష్టారాజ్యంగా వ్యవహరించారని ఆందోళన వ్యక్తంచేశారు. గుట్టు చప్పుడు కాకుండా ఎమ్మెల్యే తన నివాసంలో అధికారులు లేకుం డానే పట్టాలు పంపిణీ చేయడం వెనుక ఆంతర్యమేమిటన్నారు. 43 మందికి భూ పట్టాలు పంపిణీ చేయగా 41 మంది అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే సామాజిక వర్గానికి చెందిన వారే కావడం దారుణమన్నారు. సాక్ష్యాలతో నిరూపిస్తానన్నారు.

అయ్యప్ప ఆలయానికి మంత్రి పెద్దిరెడ్డి భూమిపూజ

నంబులపూలకుంట :స్థానిక నడింబోటి కొండ వద్ద ఆదివారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అయ్యప్పస్వామి దేవస్థానం నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ ఆలయానికి సోలార్ పవర్ ప్రాజెక్ట్ నిధి(సిఎస్ఆర్ ఫండ్స్) నుంచి రూ. 20 లక్షలు కేటాయించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అనంత వెంకట్రామిరెడ్డి, పివి సిద్ధారెడ్డి, సోలార్ ప్రాజెక్ట్ అధికారి శివశంకర్ నాయుడు పాలెం సుధాకర్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

ముడిసరుకు సరఫరా చేసి మోసపోయాం

న్యాయం చేయకపోతే ఆత్మహత్యలే శరణ్యం.. శ్యామ్ ఫెర్రోస్ స్టీల్ పరిశ్రమ బాధితులు



పరిశ్రమ ముందు ఆందోళన చేస్తున్న బాధితులు

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం రూరల్ మండలం తూమకుంట పారిశ్రామిక వాడలో ఉన్నా శ్యామ్ ఫెర్రోస్ స్టీల్ పరిశ్రమకు అవసరమైన ముడి సరుకులు సరఫరా చేసి మోసపోయామని తమకు న్యాయం జరగక పోతే ఆత్మహత్యలే శరణ్యమని బాధితులు వాపోయారు. పరిశ్రమ యాజమాన్యం చేసిన మోసాన్ని నిరసిస్తు చిత్తూరు, కర్నాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన బాధితులు పరిశ్రమ ముందు వారు వచ్చిన వాహనాలను అడ్డంగా పెట్టి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా బాధితులు షేక్ రిజ్వాన్, రెహామాన్ తదితరులు మాట్లాడుతు తాము గత కొంత కాలంగా శ్యామ్ ఫెర్రోస్ స్టీల్ పరిశ్రమకు అవసరమైన ముడి సరుకును నిబందనల మేరకు సరఫరా చేస్తున్నామన్నారు. దీనికి సంబందించి చిత్తూరుకు చెందిన పెద్ద మస్తాన్ ఎంటర్ ప్రజెస్ అల్లా ఉద్దీన్‌కు రూ. 97,35,890, మదీన స్టీల్ షేక్ రిజ్వాన్ కు రూ.7,87,919, బెంగళూరుకు చెందిన అర్పత్ ట్రేడర్స్ వారికి రూ. 1కోటి, ఎఎస్ ఎంటర్ ప్రజెస్ వారికి రూ. 6లక్షలు ఇలా ఎంతో మందికి లక్షలాది రూపాయాలు ఇవ్వాల్సి ఉందన్నారు. ముడి సరుకులు సరఫరా చేసిన వారంలోగా డబ్బులు చెల్లించాల్సుండగా 10 నెలలు గడిచినప్పటికి పరిశ్రమ యాజమాన్యం తమకు డబ్బులు చెల్లించలేదన్నారు. అప్పటి నుంచి తిరుగుతున్నప్పటికి గడువులతో కాలయాపన చేస్తున్నారే తప్ప డబ్బులు మాత్రం చెల్లించ లేదన్నారు. అయితే తాము కోనుగోలు చేసిన వారు తమ ఇళ్ల వద్దకు వచ్చి గొడవలు చేయడంతో మూడు రోజుల నుంచి ఇల్లు, భార్య బిడ్డలను వదిలి డబ్బుల కోసం వీరి చుట్టూ తిరుగుతున్నామన్నారు. తమకు న్యాయం చేయాలని చివరకు రూరల్ స్టేషన్ వద్దకు వెళ్లి ఫిర్యాదు చేశామన్నారు. విచారణ చేసిన పోలీసులు వారికి చెల్లించాల్సిన డబ్బులను చెల్లించాలని సూచించినప్పటికి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. డబ్బులు లేకుండా తాము ఇళ్లకు వెళితే గొడవలు చేస్తారని భయపడి ఇక్కడే ఉన్నామన్నారు. పరిశ్రమ యాజమాన్యం తమకు చెల్లించాల్సిన డబ్బులు చెల్లించక పోతే తమకు ఆత్యహత్యలే శరణ్యం అని అన్నారు. తమకు, తమ కుటుంబానికి ఏమి జరిగిన శ్యామ్ ఫెర్రోస్ పరిశ్రమ యాజమాన్యం, ఇందులో పని చేస్తున్న రాఖేష్‌దే పూర్తి బాధ్యత అని హెచ్చరించారు. ఇప్పటికైన యాజమాన్యం తమకు చెల్లించాల్సిన డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు ఖాదర్‌బాషా, రెహామాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రంలో టిడిపికి కాలం చెల్లింది : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్



వైసిపిలోకి చేరిన కొత్తపేట హిదయతుల్లా, తదితరులు

టిడిపికి ప్రజాక్షేత్రంలో కాలం చెల్లిందని, భవిష్యత్తులో కనుమరుగుకావడం ఖాయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక కొత్తపేటలో ఆదివారం మైనార్టీ నాయకుడు చాంద్‌బాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టిడిపి నాయకుడు కొత్తపేట హిదయతుల్లా(హిద్దూ) తన అనుచర వర్గంతో కలిసి వైసిపిలో చేరారు. వారికి ఎమ్మెల్యే వైసిపి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో తౌఫిక్, సుబహాన్, రఫీక్ అహ్మద్, మున్వర్, మన్సూర్, ముక్తియార్, దామోదర్ రెడ్డి, వసంతం నాగేశం, రంగం ఆంజనేయులు, పెద్దకోట్ల శివశంకర్‌తో పాటు వంద కుటుంబాల వారు ఉన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్‌ఛైర్మన్లు వేముల జయరామిరెడ్డి, షంషాద్‌బేగం, కౌన్సిలర్లు, నాయకులు చందమూరి నారాయణరెడ్డి, కడప రంగస్వామి, చింతా మారుతి, చింతా యల్లయ్య, కో ఆప్షన్ సభ్యుడు కరీం, పట్టణ అధ్యక్షులు నీలూరి ప్రకాష్, కోటిరెడ్డి బాలిరెడ్డి, నాయకులు ఉడుముల రాము, బడన్నపల్లి నర్శింహులు, కాచర్ల అంజి, చాంద్‌బాషా, కృష్ణాపురం జమీర్, ఎస్పీ బాషా, పెద్దిరెడ్డిగారి శ్రీనివాసులు, కత్తి పెద్దన్న, బాలంగోపాల్, సుభాన్, జెన్నే చందు, తదితరులు పాల్గొన్నారు.

'వై ఎపి నీడ్స్ జగన్‌కు' విశేష స్పందన

మడకశిర : పట్టణంలోని 7వ వార్డులో ఆదివారం చేపట్టిన 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ తనయుడు జయరాజు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో జగన్ దేశంలోనే అత్యుత్తమ సిఎంగా పేరు తెచ్చుకొన్నారన్నారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ గోపి, నగేష్, నవీన్, చిరు, రాజు, రాము, అభి, వాలంటీర్లు నాగేంద్ర, చంద్ర, హరి, శ్రావణ్, మంజు, శివ, పాల్గొన్నారు.

ధర్మవరంలో చోరీ

ధర్మవరం టౌన్ : పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవపురంలో శనివారం రాత్రి చోరీ జరిగింది. బాధితురాలు నారాయణమ్మ తెలిపిన వివరాల మేరకు.. కంటి ఆపరేషన్ చేయించుకొన్న నారాయణమ్మ తన అక్క గ్రామమైన గొట్లూరు గ్రామానికి శనివారం వెళ్లింది. ఇది గమనించిన గుర్తుతెలియని వ్యక్తులు తాళాలు పగులకొట్టి ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉంచిన రూ. 25వేల నగదుతో పాటు 3 పట్టుచీరలు ఎత్తుకెళ్లారు. ఉదయం ఇంటికి వచ్చి చూడగా బీరువా తెరిచి ఉండడంతో పాటు చీరలు చిందరవందరగా పడి ఉండటాన్ని చూసి చోరీ జరిగినట్లు గుర్తించింది.

కొత్తచెరువు : స్థానిక పోతలప్ప గుడి వీధికి చెందిన కురుబ సాలమ్మ ఇంట్లో శనివారం అర్ధరాత్రి చోరీ జరిగింది. బాధితురాలి వివరాల మేరకు.. సాలమ్మ ఇంటికి తాళం వేసి వారి బంధువుల ఇంట్లో నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడి బీరువాని ధ్వంసం చేసి 4 తులాల బంగారు ఆభరణాలు, రూ. లక్ష నగదు ఎత్తుకెళ్లారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఏకమైతేనే బిసిల రాజకీయ ఎదుగుదల

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

బిసిలు రాజకీయంగా ఎదగాలంటే ఏకం కావాలని బిసి నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక శిల్పారామంలో ఆదివారం జిల్లా రజక సంఘం అధ్యక్షులు శివప్ప ఆధ్వర్యంలో అఖిలపక్ష బిసి నాయకుల సమావేశం నిర్వహించారు. ముందుగా ఇటీవల ఎంపికైన బిసి నాయకులు ప్రమాణ స్వీకారం చేశారు. నాయకులు కొట్టాల శ్రీరాములు, సామకోటి ఆదినారాయణ మాట్లాడు తూ బిసిలు వివిధ వర్గాలుగా విడిపోయి ఐక్యత లేకుండా ఉన్నారని, ఏకమైతేనే రాజకీయంగా ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో కమిటీలు వేసి బలోపేతానికి కృషి చేయాలన్నారు. జనవరి మొదటి వారంలో పుట్టపర్తిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని, బిసి వర్గాలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతేంద్ర, గౌరవాధ్యక్షులు గఫూర్‌సాబ్, ప్రధాన కార్యదర్శి పవన్ కళ్యాణ్, నాయకులు పెద్ద పోతుల రవీంద్ర, శ్రీనివాస్ నాయుడు, సుధాకర్, మహేష్, మేకల కేశప్ప, వాల్మీకి నరేష్, కేశినేని ఆదినారాయణ, సుబ్రహ్మణ్యం, లావణ్య, శ్యామల పాల్గొన్నారు.

టిడిపితోనే అభివృద్ధి సాధ్యం : గుండుమల

ప్రజాశక్తి-మడకశిర

టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి తెలిపారు. 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ' లో భాగంగా ఆదివారం గుండుమల ఆధ్వర్యంలో మండల పరిధిలోని చందకచర్ల పంచాయతీ డి.అచ్చంపల్లి గ్రామంలో తెలుగుతమ్ముళ్లు ఇంటింటికీ వెళ్లి భవిష్య త్తుకు గ్యారెంటీ కార్డులను పంపిణీ చేశారు. టిడిపి అధికారంలోకి వస్తే చంద్రబాబు చేపట్టే సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి, మంజునాథ, బాలేపల్లి రాజు, ఆంజనేయులు, క్రిష్ణప్ప, రామకృష్ణ, వెంకటాద్రి, రంగనాథ్, రంగస్వామి, శివప్ప, శీనప్ప, కాంతప్ప, గౌడనహల్లి అశ్వత్తప్ప, నరసింహప్ప, శంకర్, తిమ్మప్ప, హనుమంతరాయప్ప, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు. టిడిపి, జనసేనపార్టీల ఉమ్మడి కార్యాచరణలో భాగంగా పట్టణంలోని 17వ వార్డు నాగన్నకుంటలో 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తర్‌సాబ్, మనోహర్, పుల్లయ్య చౌదరి, సుబ్బరాయుడు, కృష్ణమూర్తి, మల్లికార్జున, శివ, రమేష్, శంకర, మంజు, రవి, తనూజ్, సంతోష్, పవన్, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

'చిలకం' గ్రామాల పర్యటన

ముదిగుబ్బ : జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి ఆదివారం మండల పరిధిలోని రాళ్ల అనంతపురం, సిద్ధన్నగారిపల్లి, బీడీమర్రి, గంగిరెడ్డిపల్లి, కొడవండ్లపల్లి, బుధనాంపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఆయన ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గ్రామాలు సస్యశ్యామలం కావాలంటే జనసేన, టిడిపిలను గెలిపించుకోవాలని ప్రజలను కోరారు.

ఘనంగా ఉచిత సామూహిక వివాహాలు

ప్రజాశక్తి-కొత్తచెరువు రూరల్



వధూవరులకు సరుకులు అందజేస్తున్న రత్నాకర్

లండన్‌కు చెందిన సత్యసాయి భక్తుల సహకారంతో ధర్మశాల వ్యవస్థాపకుడు చల్లా సాయికృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని ఇండ్లవెంకటంపల్లి(చెన్నకేశవపురం)లోని లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయ ఆవరణలో ఉచిత సామూహిక వివాహాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 25 జంటలు ఒక్కటయ్యాయి. ముఖ్యఅతిథిగా సత్యసాయి సెంట్రల్ ట్రస్టీ ఆర్‌జె.రత్నాకర్ హాజరై ప్రతి జంటకూ బంగారు తాళిబొట్టు, మెట్టెలు, పెళ్లిదుస్తులు, నిత్యావసర సరుకులు అందజేశారు. వివాహాల అనంతరం వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ ఛైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ ఛైర్మన్ తిప్పన్న, వెంకట్రామిరెడ్డి, కౌన్సిలర్ చెరువు భాస్కర్‌రెడ్డి, మాధవరెడ్డి, సాయి ఆరామం గంగాధర్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, సోమకోటి ఆదినారాయణ వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో నాయకులు పుల్లప్ప, వలిపి శ్రీనివాసులు, సాలక్కగారి శ్రీనివాసులు, ఓబిరెడ్డి తదితరులు ఉన్నారు.

అవకాశమిస్తే ప్రజలకు సేవ చేస్తా

ప్రజాశక్తి-మడకశిర రూరల్



సిఎం జగన్‌తో హనుమంతరాయప్ప

మడకశిర నియోజకవర్గం నుంచి వైసిపి తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు పార్టీ సీనియర్ నాయకుడు రేకులకుంట ఎన్.హనుమంతరాయప్ప ఆసక్తి చూపుతున్నారు. ఈ మేరకు ఆయన వైసిపి అధినేత, సిఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ వైసిపి ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి తన వంతుగా సేవ చేశానన్నారు. రేకులకుంట గ్రామంలో నివాసం ఉంటూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటున్నానన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో నాయకులు, ప్రజలతో సత్సంబంధాలు ఉన్నాయన్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలు, పంచాయతీలు, గ్రామాల్లో వైసిపి నాయకులు, కార్యకర్తలను కలిశానన్నారు. ఒక్క అవకాశం కల్పిస్తే నియోజక వర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని తెలిపారు.

చంద్రబాబుతోనే ఎపి అభివృద్ధి

కొత్తచెరువు రూరల్ : చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని నియోజకవర్గ ఇన్‌ఛార్జి పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని గౌనికుంటపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన 'బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో పల్లె పాల్గొన్నారు. అంతకుముందు పల్లెకు గ్రామంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఐదు కుటుంబాలకు చెందిన 30 మంది టిడిపిలో చేరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, సాలక్కగారి శ్రీనివాసు లు, ఓబుళరెడ్డి, అడపాల రామకృష్ణ, డ్రైవర్ కేశప్ప, బైరాపురం సర్పంచి రవి, లక్ష్మీనారాయణ, నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తచెరువు : మండల పరిధిలోని బైరాపురం పంచాయతీ ఓబుళదేవరపల్లి, గౌనికుంటపల్లి గ్రామాల్లో ఆదివారం 14 కుటుంబాలు టిడిపిలోకి చేరాయి. వైసిపి నాయకులు చెన్నారెడ్డి, గోవిందరెడ్డి, నరసింహారెడ్డి, రామచంద్రారెడ్డి, గోపాల్‌రెడ్డి, చిన్నపరెడ్డి, తదితరులకు మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి టిడిపి కండు వా వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, సర్పంచి రవికుమార్, నాయకులు లక్ష్మీనారాయణ, సూరి, సుధాకర్, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ శ్రీనివాసులు, బోయ రాజు, బాబు, వెంకటేశులు, భక్తవత్సలం నాయుడు, తదితరులు పాల్గొన్నారు